


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 19 ఆగస్టు 2025

పేజీలు - 08


# వెనుకబడిన జిల్లాల అభివృద్ధే లక్ష్యం!

**63వ ర్యాంకులో వైఎస్ఆర్ కడప జిల్లా**

**ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ జిల్లాలో మరింత సమర్థ వంతంగా అమలు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్:



దేశంలోని వెనుకబడిన జిల్లాలను అభివృద్ధి చేయడం ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశ్యం అని,జిల్లా లో ఈ కార్యక్రమం ను సమర్థ వంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. సోమవారం రాత్రి జిల్లా సచివాలయం లోని బోర్డు రూము సమావేశపు మందిరం నందు జిల్లాలో ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ అమలు తీరు ను సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2018 జనవరి లో ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ నుప్రారంభించిందనీ,వెనుక బడిన జిల్లాల్లో సామాజిక,ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ఆరోగ్య, పోషణ, విద్య,వ్యవసాయం, నీటి వనరులు, ఆర్థికాభివృద్ధి నైపుణ్యాల అభివృద్ధి, మరియు ప్రాథమిక మౌలిక సదుపాయాలు వంటి రంగాలలో వెనుకబడి ఉన్న జిల్లాలను ఎంపిక చేశారన న్నారు. నీతి ఆయోగ్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తుందని మరియు ప్రజల ఆరోగ్య సంరక్షణ,విద్య, వ్యవసాయం, ఆర్థికాభివృద్ధి మరియు మౌలిక సదుపాయాలు వంటి ముఖ్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందనన్నారు.ఈ కార్యక్రమము లో ప్రజలు సామాజిక-ఆర్థిక స్థితి మెరుగు పడుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాలలో మొత్తంగా దేశ వ్యాప్తంగా ...మిగతా 2పేజీలో




# బద్వేల్.. అలజడి!

- అసంబద్ధంగా కడప జిల్లా పునర్విభజన ప్రతిపాదన?
- నూతన జిల్లా కేంద్రంగా రాజంపేట?
- బద్వేల్‌ను అందులో కలిపే అవకాశం ఉందనే ప్రచారం
- రాజంపేటకు వెళ్ళాలంటే బద్వేల్ నుంచి 76 కి.మీటర్లు తప్పనిసరి
- ఇక కలసపాడు నుంచి 150 కి.మీటర్లు
- వ్యతిరేకిస్తున్న బద్వేల్ నియోజక వర్గ ప్రజలు, రాజకీయ నేతలు
- ఈనెల 29,30 తేదీలలో జిల్లాలో పర్యటించనున్న సబ్‌కమిటీ?
- బద్వేల్ విభజన ప్రతిపాదను నిరసిస్తూ ఆందోళనలకు రెడీ

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

ఏపీలో జిల్లాల పునర్విభజన ప్రక్రియ మొదలైంది. కొత్త జిల్లాల ఏర్పాటు, ఉన్న జిల్లాల పేర్లు మార్పు, డివిజన్లు, మండలాలు ఇలా అన్ని అంశాలపై అధ్యయనం చేసేందుకు మంత్రుల సబ్ కమిటీ ఏర్పాటు అయిన సంగతి తెలిసిందే. నెల రోజుల్లో దీనిపై నివేదిక ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చిన సంగతి విదితమే. ఈ మంత్రుల సబ్ కమిటీలు అనగాని సత్యప్రసాద్, పొంగూరు నారాయణ, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదేండ్ల మనోహర్, సత్య కుమార్ యాదవ్ ఉన్నారు. ఈ కమిటీ మొదటి సారి సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దీంతో కడప జిల్లాలో అలజడి మొదలైంది. జిల్లాను మరోసారి కుదించే అవకాశం కనిపిస్తోంది. రూపురేఖలు మారిపోనున్నాయి. ప్రధానంగా బద్వేల్ నియోజక వర్గం భవిష్యత్‌పై ఆ ప్రాంత ప్రజల్లో ఆందోళన మొదలైంది. బద్వేల్‌ను అన్నమయ్య జిల్లాలో కలుపుతారన్న ప్రతిపాదన తెరపైకి రావడంతో దీన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు తెలుపుతున్నారు. తమను కడప జిల్లాలోనే కొనసాగించాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

**రాష్ట్రంలో** జిల్లాల పునర్విభజనపై ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఇప్పటికే ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. జిల్లాలు, మండలాలు, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులపై సెప్టెంబర్ 15వ తేదీ నాటికి ప్రభుత్వానికి తుది నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ఆదేశాలు చేశారు. దీంతో మంత్రుల కమిటీ వేగం పెంచింది. ఈనెల 29, 30 తేదీల్లో ఉమ్మడి 13 జిల్లా కేంద్రాల్లో మిగతా 2పేజీలో

## ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ఆదేశాలతోనే డాబాను కూలగొట్టారు

**మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి**



2లో

## విద్యుత్ షాక్‌తో కౌలు రైతు మృతి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** విద్యుత్ షాక్‌తో ఓ కౌలు రైతు మృతి చెందిన ఘటన కడప జిల్లా మైదుకూరు మున్సిపాలిటీలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆళ్లగడ్డ తాలూకా బాచుపల్లి గ్రామానికి మిగతా 2పేజీలో

## పెన్నా పరివాహక ప్రజలు అప్రమత్తంగా వుండాలి

... వార్త 7వ పేజీలో

## ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించండి

**ఎస్పీ అశోక్ కుమార్**



... వార్త 8వ పేజీలో

## అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానం



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వ విద్యాలయంలోని భూ విజ్ఞానశాస్త్ర విభాగములో ఆచార్యులుగా పనిచేస్తున్న ఎన్. జయరాజుకు యూ.కే.లోని స్కాట్లాండ్ సెయింట్ ఆం డ్రూస్ యూనివర్సిటీ, నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకు ఆహ్వానం అందింది. ఈయన ఈ నెల 19 నుంచి 22 తేదీ వరకు జరిగే సదస్సులో "భారతదేశ తూర్పు తీరంలోని కొన్ని ప్రాంతాల నుండి సముద్ర కాలుష్యాన్ని విశ్లేషించడానికి మలస్కన్ షెల్స్ వినియోగం" అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని సమ ర్పించనున్నారు.ప్రొఫెసర్ ఎన్. జయరాజు గతంలో 70 దేశాలలోని అంతర్జాతీయ సదస్సులలో పత్ర సమర్పణ చేశారు. ఈయన భూ విజ్ఞాన శాస్త్రం పై రాసిన వ్యాసాలు పలు జాతీయ, అంతర్జాతీయ పత్రికలలో ప్రచురి తమయ్యాయి. ప్రొఫెసర్ ఎన్. జయరాజుకు అంతర్జాతీయ సద స్సుకు ఆహ్వానం అందడం పట్ల వైవీయూ వీసి ఆచార్య అల్లం శ్రీనివాస రావు, రిజిస్ట్రార్ ఆచార్య పి. ప ద్మ, పిన్సిపల్ ఆచార్య టి. శ్రీనిసాస్, భూ విజ్ఞానశాస్త్ర అధ్యాపకులు ఆచార్య. రఘు బాబు, ఆచార్య సునీత, సహ ఆచార్యులు శ్రీనివాస గౌడ్, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## వెనుకబడిన జిల్లాల అభివృద్దే లక్ష్యం!

(మొదటి పేజీ తరువాయి)

వైఎస్ఆర్ కడప జిల్లా ర్యాంకు 63గా, 73.6 స్కోర్ కలదని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో ఆస్పిరేషనల్ జిల్లాలు అయిన వై ఎస్ ఆర్ కడప, పార్వతిపురం, అల్లూరి సీతారామరాజు జిల్లా లలో మన జిల్లా 73.6 స్కోర్ తో మొదటి స్థానంలో ఉన్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ లో 89.6 స్కోర్ తో 35 వ ర్యాంక్, విద్య లో 71 స్కోర్ తో 100 వ ర్యాంక్, వ్యవసాయం లో 62.9 స్కోర్ తో 24 వ ర్యాంక్,ఆర్థికాభివృద్ధి లో 46.7 స్కోర్ తో 71 వ ర్యాంక్,మౌలిక సదుపాయాలు లలో 81.7 స్కోర్ తో 34 వ ర్యాంక్‌లో ఉన్నామని తెలిపారు. నీతి ఆయోగ్ వారు ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ లో కనబరిచిన ఇండికేటర్స్ ఆధారంగా ఆయా శాఖల అధికారులు ఈ అంశం పై అవగాహన పెంచుకొని సరియైన వివరాలను అందివ్వాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ లో వైద్య ఆరోగ్య శాఖ విస్తృత స్థాయిలో సేవలు అందించాలని,టిబి పేషంట్స్ లను నమోదు,వారికి సకాలంలో మందుల పంపిణీ పై టిబి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్, డి ఆర్ డిఏలు కలిసి సమిష్టిగా పనిచేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. ఆ దిశ గా అధికారులు పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పి.డి. డా.రాజ్యలక్ష్మి, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు చంద్రానాయక్, రవి చంద్ర, డీపీఓ రాజ్యలక్ష్మి, సీపిఓ హజారతయ్య, డ్వామా పిడి ఆది శేషారెడ్డి, డిఎం హెచ్ ఓ డా.నాగరాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మ్మెల్యే సుధాకర్ యాదవ్ ఆదేశాలతోనే డాబాను కూలగొట్టారు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు వైసిపి నాయకులు శ్రీకాంత్ చెందిన డాబాను కక్షపూరితంగా కూల్చివేయడం జరిగిందని మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి విమర్శించారు. సోమవారం కడప కర్నూల్ జాతీయ రహదారిలోని నగిరి శ్రీకాంత్ చెందిన డాబాను కూల్చిన తర్వాత మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి నగిరి శ్రీకాంత్‌ను, ఇతర వైసీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం దువ్వూరు మండలం ఇడమడక గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు నగిరి శ్రీకాంత్ చెందిన డాబాను టీడీపీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మరో సారి కక్షపూరితంగా వ్యవహరించారు. గత ముప్పై సంవత్సరాల నుండి హొటల్ పెట్టుకుని జీవనం చేసేవారు. సోమవారం ఉదయం 4 గంటల నుంచి వచ్చి నగరి శ్రీకాంత్ కు చెందిన డాబాను. పోలీసులు ఆధికారుల పర్యవేక్షణ లో పూర్తిగా నేలమట్టం చేశారుఅని ఆయన అన్నారు. నగిరి శ్రీకాంత్ , అతని భార్య మాట్లాడుతూ ఇకనైనా మీ కళ్ళు చల్లబడ్డాయా పుట్టా సార్ అని అన్నారు. మైదుకూరు నియోజకవర్గంలో కేసీ కెనాల్ పక్కన మా ఒక్కరి డాబాలే మాత్రమే మీకు కనిపించాయా, వందల ఇండ్లు వందల హొటల్లు నిర్మించుకున్నారని, మా ఒక్కరి డాబాలు కూల్చడమే పని కట్టుకొని కూల్చారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగిరి శ్రీకాంత్, శ్రీకాంత్ కుటుంబ సభ్యులు, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి , మండల వైసీపీ కన్వీనర్ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కడ్డీల నాగరాజు , గుర్రాల మునిరెడ్డి, పెద్ద ఎత్తున వైసిపి కార్యకర్తలు, ఇడుమడక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బద్వేల్ అలజడి!

(మొదటి పేజీ తరువాయి)

పర్యటించి ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి వినతులు స్వీకరించాలని నిర్ణయించారు. ఈలోపు కూడా ప్రజలు తమ వినతులను జిల్లా కలెక్టర్‌కు పంపించవచ్చని చెప్పారు. సెప్టెంబర్ రెండో తేదీ వరకు మాత్రమే ప్రజలు, ప్రజా ప్రతినిధుల నుంచి వినతులు స్వీకరించనున్నారు. గత వైసీపీ హయాంలో 13 ఉమ్మడి జిల్లాలను.. 26 జిల్లాలుగా విభజించారు. అప్పట్లో జిల్లాల విభజనలో హేతుబద్ధత పాటించలేదన్న విమర్శ ఉంది. ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా జిల్లాల విభజన చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే ఇప్పుడు వాటిని సరిచేసే పనిలో కూటమి ప్రభుత్వం పడింది. ఒకవైపు క్యాబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేస్తుండగా.. ఏపీలో మరో ఆరు కొత్త జిల్లాలు ఏర్పాటు అవుతాయని.. మొత్తం 32 జిల్లాల ప్రకటన ఉంటుందని సోషల్ మీడియా వేదికగా ప్రచారం నడుస్తోంది. దీంతో కడప జిల్లాలో అలజడి మొదలైంది. జిల్లాను మరింత కుదించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో కడప, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్, రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి పది జిల్లాలతో కడప కొనసాగేది. అయితే పార్లమెంటు పరిధిని ఒక జిల్లా కేంద్రంగా చేస్తూ కడపను విభజించి అన్నమయ్య జిల్లా ఏర్పాటు చేశారు. జిల్లాలోని రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటితో పాటు చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లి, పీలేరు, మదనపల్లి నియోజక వర్గాలను కలిపి రాయచోటి జిల్లా కేంద్రంగా అన్నమయ్య జిల్లాను ప్రకటించారు. అయితే మొదటే దీనిపై కొంత వ్యతిరేకత వ్యక్తమైనా అప్పటి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. ఇలా కడప జిల్లాను విభజించారు. దీంతో జిల్లా నైసర్గిక స్వరూపం పూర్తిగా మారిపోయింది. ఇక కడప, కమలాపురం, ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు, బద్వేల్, పులివెందుల నియోజక వర్గాలను కలిపి వైయస్ఆర్ కడప జిల్లాగా ఏర్పాటు చేశారు. ఇందులో బద్వేల్ ఎస్సీ రిజర్వుడు నియోజక వర్గం. ప్రస్తుతం 11,228 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో, 2011 జనాభా లెక్కల ప్రకారం 20,60,654 మంది జనాభా కలిగి ఉంది. 36 మండలాలున్నాయి. ప్రస్తుతమున్న నియోజక వర్గా కేంద్రాలన్ని జిల్లా కేంద్రమైన కడపకు 50-60 కిలోమీటర్ల పరిధిలోనే ఉండటంతో పాలనాపరమైన ఎటువంటి ఇబ్బందులు కలగడం లేదు.

అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం జిల్లాల పునర్విభజనపై దృష్టి సారించడంతో జిల్లాలో కొంత గందరగోళం నెలకొంది. ప్రధానంగా బద్వేల్ నియోజక వర్గాన్ని నూతనంగా రాజంపేటను జిల్లా కేంద్రం చేసి అందులో కలుపుతారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రస్తుతం ఉన్న అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, రాయచోటి, రైల్వేకోడూరును కొనసాగిస్తూ నూతనంగా బద్వేల్‌ను ఆ జిల్లాలో కలిపే అవకాశమున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఎటువంటి స్పష్టత లేదు. కానీ బద్వేల్ నియోజక వర్గంలో అలజడి మొదలైంది. బద్వేల్‌ను రాజంపేటలో కలపే ప్రతిపాదనను ఆ నియోజక వర్గ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రస్తుతం బద్వేల్ నియోజక వర్గంలో ఏడు మండలాలు కొనసాగుతున్నాయి. కలసపాడు, బి.కోడూరు, శ్రీకాశినాయన, పోరుమామిళ్ళ, బద్వేల్, గోపవరం, అట్లూరు మండలాలున్నాయి. ప్రస్తుతం కడప-బద్వేల్ మధ్య 60 కి.మీటర్లు ఉంది. అదే పోరుమామిళ్ళ 79, కాశీనాయన 83.3 కి.మీటర్లు, కలసపాడు 93.3 కి.మీటర్ల దూరముంది. ఈ మూడు మండలాలతో పాటు బి.కోడూరు, గోపవరం, అట్లూరు మండలాల ప్రజలంతా బద్వేల్‌ను కేంద్రంగా చేసుకుంటారు. ఆ తరువాత కడపపై ఆధారపడతారు. పాలనాపరమైన అంశాలన్ని బద్వేల్ డివిజన్ కేంద్రం నుంచే సాగుతుంటాయి. బద్వేల్‌కు పొరుగున మైదుకూరు, కడప నియోజక వర్గాలున్నాయి. దీంతో ప్రస్తుతం పాలనాపరమైన ఇబ్బందులు లేవనే చెప్పాలి. అయితే ప్రస్తుతం బద్వేల్‌ను రాజంపేటలో కలిపే తీవ్ర ఇబ్బందులు ఎదురు కాకతప్పదు. బద్వేల్ నుంచి నూతన ప్రతిపాదిత జిల్లా కేంద్రానికి చేరుకోవాలంటే 76 కి.మీటర్లు ప్రయాణం చేయాలి. అదే నియోజక వర్గ పరిధిలోని పోరుమామిళ్ళ నుంచి రాజంపేటకు 144 కి.మీటర్లు, కాశీనాయన నుంచి 148 కి.మీటర్లు, కలసపాడు నుంచి రాజంపేట వెళ్ళాలంటే 150 కి.మీటర్లు ప్రయాణించక తప్పదు. దీన్ని నియోజక వర్గ ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ప్రస్తుతం కడప జిల్లా కేంద్రంగా పాలనసౌలభ్యంతో కొనసాగుతోంది. వ్యాపార, వాణిజ్య, సేవా రంగాలకు, విద్యా, వైద్యం వంటివాటికి కూడా కడప అనుకూలంగా ఉంది. అందువల్లే తమను కడప జిల్లాలోనే కొనసాగించాలని గట్టిగా కోరుతున్నారు. విభజిస్తే తీవ్ర ఆందోళనలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నియోజక వర్గ ప్రజలు కొత్త ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ నిరసనల బాట పట్టారు. అన్ని రాజకీయ పార్టీల నేతలు కూడా ప్రజా నిరసనకు మద్దతునిస్తున్నారు.

**ఈనెల 29, 30 తేదీల్లో జిల్లాలో సబ్‌కమిటీ పర్యటన..**

కాగా, క్యాబినెట్ సబ్‌కమిటీ ఈనెల 29, 30 తేదీలలో జిల్లాలో పర్యటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. అయితే తేదీ ఖరారు కాలేదు. జిల్లాలు, మండలాలు, గ్రామాల పేర్ల మార్పు, సరిహద్దుల సవరణలపై ప్రజల నుండి సూచనలు, విజ్ఞప్తులను కమిటీ సేకరిస్తుంది. ప్రజల అభిప్రాయాలను, చారిత్రక, సాంస్కృతిక, ప్రాంతీయ అంశాలను పరిగణనలోకి తీసుకొని సమగ్ర అధ్యయనం చేస్తుంది. అధ్యయనం ఆధారంగా సమగ్ర నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి కమిటీ సమర్పిస్తుంది. ప్రభుత్వం సూచించినట్లు, ప్రాంతీయ గుర్తింపు, సాంస్కృతిక విలువలు, చారిత్రక నేపథ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి సిఫారసులు చేస్తుంది. అందువల్ల ఈ కమిటీ ఎదుట పెద్ద ఎత్తున హాజరై బద్వేల్‌ను కడప జిల్లాలోనే కొనసాగించాలని కోరాలని నియోజక వర్గ ప్రజలు, మేధావులు నిర్ణయించారు. అవసరమైతే ఆందోళన చేపట్టేందుకు కూడా వెనుకాడమని వారు హెచ్చరిస్తున్నారు.

## విద్యుత్ షాక్‌తో కౌలు రైతు మృతి


(మొదటి పేజీ తరువాయి)

చెందిన రాగాల పవన్ (35) గత 2 సంవత్సరముల నుండి మైదుకూరులో నివాసం ఉంటూ భూమి కౌలుకు తీసుకొని జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఉదయం పొలంనకు నీరు పెట్టుటకు వెళ్లి మోటర్ స్టార్టర్ ఆన్ చేసే సమయంలో కరెంట్ షాక్ కుడి చేయికి తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. అతని భార్య అన్నం తీసుకొని పొలం దగ్గరికి వెళ్ళగా భర్త పడి ఉండటాన్ని గమనించి అతని దగ్గరికి వెళ్లి అతనిని లేపగా అతను లేయక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది.వెంటనే పోలీసులు అక్కడకు వెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు గమనించిన పోలీసులు అతనిని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి పోస్టుమార్టం చేసి అతని స్వగ్రామమైన బాచుపల్లికి పంపడం జరిగింది. అతనికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మైదుకూరు ఎస్సై చిరంజీవి కానిస్టేబుల్ బాదుల్లాలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు వేంపల్లి మండల మీట్

**వేంపల్లి, మేజర్‌న్యూస్ :** నేడు వేంపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని వైయస్సార్ సభా భవనంలో జరుగుతుందని ఎంపీడీవో కులాయమ్మ తెలిపారు ఎంపీపీ లక్ష్మీ గాయత్రి ఆధ్వర్యంలో ఈ మండల సమావేశం జరుగునని ఆమె తెలిపారు ఈ సమావేశంలో విద్యుత్ తాగునీరు హౌసింగ్ ఉపాధి హామీ అన్ని ప్రభుత్వ శాఖలపై చర్చ జరుగుతుందని కావున ఈ సమావేశానికి వేంపల్లి మండలానికి చెందిన ప్రభుత్వ అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు అందరూ పాల్గొనాలని తెలిపారు.


## ప్రిన్సిపల్ ఇందిరాను సస్పెండ్ చేయాలి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇం దిరా విద్యార్థులును దాడి చేశారని సస్పెండ్ చేయాలని కోరుతూ సోమవారం కడప జిల్లా కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడుకు పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న,పిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు కే. సుబ్బరాయుడు, ఏఐఎస్‌బి జే.జయవర్ధన్, ఏఎస్ వైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబయ్య వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పెండ్లిమర్రి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యా ర్థులును ప్రార్థన సమయానికి రెండు నిమిషాలు హాజరు కాలేదని సాకుతో లెక్చరర్ సాయి రాం రెడ్డి సహాయంతో ప్రిన్సిపల్ ఇందిరా విద్యార్థులను తమ ఛాంబర్‌లోకి పిలిపించుకొని ఇష్టానుసారంగా అసభ్యపదజాలంతో దూషిస్తూ దాడి చేయడం జరిగిందిని, మానవ హక్కుల ఉలంగనే ఈ వ్యవహారం మొ త్తం వీడియో కూడా వైరల్ అయి 15రోజులు కావస్తున్నా, విచారణ కానీ చర్యలు తీసుకోలేదని, ఇలాంటి ఘటనలు జరగకుండా పెండ్లిమర్రి ప్రిన్సిపాల్ ఇందిరా, లెక్చరర్ సాయిరామ్ రెడ్డిని సస్పెండ్ చేయాలని ఇంటర్ కళాశాల ఆర్జెడి సురేష్‌బాబుకు ఫిర్యాదు చేసిన ఆ ప్రిన్సిపాల్ ఇందిరాకే వత్తాసు పలుకు తున్నారన్నారని వినతి పత్రం ఇచ్చారు.

## త్రాగునీటి బోరు ప్రక్కనే రైతు వ్యవసాయ పొలానికి నీరు మళ్లించడానికి బోర్ వేయడం సబబేనా.?

### చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతి



**కలసపాడు,మేజర్‌న్యూస్:** మండలంలోని ఎగువ తంబళ్లపల్లె గ్రామపంచాయతీ పరిధిలో దిగువ తంబళ్లపల్లె గ్రామంలో బీసీ కాలని సమీపంలో ప్రభుత్వం తాగునీటి సరఫరా కోసం ఏర్పాటుచేసిన మోటర్లు హ్యాండ్ పంపు ఉన్నది. సదరు బోరు ప్రక్కనే ఆ గ్రామములో ఓ రైతుకు ఇంటి స్థలాలున్నవి. ఒక రైతు తనకు ఉన్న ఇంటి స్థలం ఒకటిన్నర సెంటు స్థలం ఉండటంతో తన సొంత పొలానికి సాగు నీటిసరఫరా కొరకు బోరు బావి వేయడం పై గ్రామ ప్రజలు అభ్యంతరం తెలిపారు. కానీ ఆ రైతు ఎవరు చెప్పినా వినకుండా దౌర్జన్యంగా వ్యవహరించడం వల్ల పరిస్థితిని గమనించిన గ్రామ ప్రజలు ఈ విషయంపై గ్రామ ప్రజలు తమకు త్రాగు నీటి సరఫరా కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోరు బావి నీళ్లు వస్తుండగా సదరు రైతు తన స్వంత వ్యవసాయ పొలంలో పంటలు సాగు చేసుకోవడానికి గ్రామ ప్రజలందరికి సంబంధించిన త్రాగునీటి మోటర్ పక్కనే బోరుబావి తవ్వడం ప్రజలు ఆగ్రహించిన నీటిని మళ్లించు కోవాలని ప్రయత్నించడం మంచి పద్ధతి కాదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం పై జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు పోయేందుకు ప్రజా సంఘాల నాయకులను, పత్రికా ప్రతినిధుల దృష్టికి తీసుకు వచ్చారు. ఈ విషయం పై జిల్లా ప్రజా సంఘాల నాయకులను పత్రికా ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్య పరిష్కారం కోసం జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావడం కోసం మండల తహసీల్దార్ కార్యాలయంలో పిర్యాదు చేశారు. స్థానికుల పట్ల చిన్న చూపు చూస్తే సహించేది లేదని స్థానిక ప్రజలు పత్రికా ప్రకటన ద్వారా కోరుకుంటున్నామని స్థానిక ప్రజలు తెలిపారు. తన సొంత స్థలం ఉందన్న సాకుతో ఇక్కడ బోరు వేస్తామని అంటే గ్రామంలో 300 కుటుంబాలకు త్రాగునీరుకు కష్టాలు తప్పవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు న్యాయం చేయాలని కోరుతున్నామని గ్రామ పంచాయతీ ప్రజలు మండలతహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

## జమ్మలమడుగు అర్బన్ సీఐగా నరేష్ బాబు పదవీ బాధ్యతలు స్వీకరణ



**జమ్మలమడుగు-ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు అర్బన్ సిఐగా నరేష్ బాబు పదవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు. పేకాట, మట్కా, గ్యాంబ్లింగ్ క్రికెట్ బెట్టింగ్ తదితర కార్యకలాపాలను పై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ట్రాఫిక్ నియంత్రణపై కూడా దృష్టి సారిస్తామన్నారు.

## ఐదేళ్ల ఎమ్మెస్సీ కోర్సులో ప్రవేశానికి వైవీయూ దరఖాస్తులు

### ఇంటర్ ఎం.పీ.సీ. బై.పి.సి. ఉత్తీర్ణ విద్యార్థులు అర్హులు


**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాలలో ఎమ్మెస్సీ ఎర్త్ సైన్స్ విభాగంలో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ అప్లైడ్ జియాలజీ కోర్సు లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు సంచాలకులు టి .లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. ఈ కోర్సుల్లో పట్టభద్రులైన వారికి మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కోర్సులో ప్రవేశానికి ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపిసిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిధిలోని ఏపీ మైన్స్ అండ్ జియాలజీ శాఖలో టెక్నికల్ అసిస్టెంట్ రాయల్టీ ఇన్స్పెక్టర్, జియాలజిస్ట్‌గా అర్హత పొందవచ్చున్నారు. ఇంకా ఏపీఎస్ఆర్ఏసీ, ఏపీ ఎస్ ఎమ్ డి సి , ఏపీ గ్రౌండ్ వాటర్ బోర్డ్ వంటి సంస్థలలో అవకాశాలు లభిస్తాయన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే లెక్చరర్ పోస్టులకు అర్హులన్నారు. సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచ్ లో లెక్చరర్ గా, సెంట్రల్ గవర్నమెంట్ ఓఎన్‌జిసి, జిఎఐఎల్ , సెయిల్, కోల్ ఇండియా లిమిటెడ్, బిపిఎల్, ఇస్రో తదితర సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చున్నారు. ఆసక్తి గల విద్యార్థులు రిజిస్ట్రేషన్, ఇతర వివరాలకు 8985597928 ,9985442196 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## కొత్త బార్లు లైసెన్సుకు దరఖాస్తు ఆహ్వానం



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం ఉన్న 38 బార్లకు ఈ నెలా ఆఖరికి కాల పరిమితి ముగుస్తుండడంతో కొత్త లైసెన్సుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజ్ తెలిపారు, సోమవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో 27 బార్లు అన్నమయ్య జిల్లాలో 11 బార్లకు కొత్తగా దరఖాస్తులు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు తెలిపారు, ఈనెల 18వ తేదీ నుండి 26వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు, ఒక దరఖాస్తుకు 5 లక్షల రూపాయలు చెల్లించాలని దీనితోపాటు అదనంగా 10 వేల రూపాయలు కూడా చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు, బార్ల లైసెన్సుకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 28వ తేదీ ఉదయం కడప కలెక్టరేట్ నందు లాటరీ తీసి ఎంపిక చేయబడుతుందని తెలిపారు, ఎంపికైన లైసెన్స్ దారులకు మూడు సంవత్సరాల కాల పరిమితి ఉంటుందని మొదటి సంవత్సరం 55 లక్షల రూపాయలు లైసెన్స్ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందన్నారు, మిగతా రెండు సంవత్సరాల రెన్యువల్‌కు 10% అధికంగా ఫీజు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అదనపు కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, సూపరింటెంట్ రవికుమార్ పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి : తులసి రెడ్డి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఓటర్ల జాబితాలో అవకతవకలకు గానూ ఎన్నికల కమిషన్ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. సోమవారం కడపలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ అంపైర్‌లా కాకుండా బీజేపీ టీమ్ ప్లేయర్‌గా ప్రవర్తించడం గర్హనీయమన్నారు. ప్రజా స్వామ్యానికి ఎన్నికలు ప్రాణవాయువు.అటువంటి ఎన్నికలకు సక్రమమైన ఓటర్ల జాబితా ప్రామాణికం. కానీ అటువంటి ఓటర్ల జాబితాలో కొందరు అర్హులకు చోటు లేకపోవడం, కొందరు అనర్హులు ఉండడం సర్వసాధారణం అయింది. ఈ అంశాన్ని ప్రస్తావించినందుకు గానూ రాహుల్ గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఎన్నికల కమిషన్ డిమాండ్ చేయడం విడ్డూరమన్నారు. అవకతవకలు ఉన్నందుకు ఎన్నికల కమిషనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ కూడా ఓటర్ల జాబితాలో అవక తవకలు ఉన్నాయని అన్నారు. మరి ఆయనను కూడా క్షమాపణ చెప్పాలని ఎన్నికల కమిషన్ అడగాలి కదా నిస్పక్షపాతంగా ఉండాల్సిన ఎన్నికల కమిషన్ నియామకమే పక్షపాతంతో కూడుకొని ఉంది.నియామక కమిటీలో ప్రధాన మంత్రి,లోక్‌సభలో ప్రతి పక్ష నాయకుడుతో పాటు న్యాయమూర్తి బదులు కేంద్ర మంత్రి ఉండడమే ఇందుకు కారణమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని తులసి రెడ్డి కోరారు.

## రేపు శ్రీ వరసిద్ధి వినాయక 20వ వార్షికోత్సవ వేడుకలు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులో కేసీకెనాల్ సమీపాన వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి మందిరం నందు రేపు 20వ తేది,బుధవారం 20వ వార్శికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ మహాగణపతి శ్రీలక్ష్మి నరసింహా స్వామిలకు పంచామృతాభిషేకం, తీర్థ ప్రసాదాలు, అలాగే హొామం, మహాపూర్ణహారతి, మంగళహారతి తదితర పూజ కార్య క్రమాలు జరుగుతాయన్నారు. అలాగే సాయంత్రం 5గంటలకు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే భక్తులకు మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. కావున మండలంలోని భక్తాలందరూ హాజరై స్వామివారి దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కమిటీ సభ్యులు తెలిపారు.

## కె.ఎస్.ఆర్.ఎం. ఇంజినీరింగ్ కళాశాల - ప్రూడెంట్ స్మార్ట్ సొల్యూషన్స్ మధ్య అవగాహన ఒప్పందం

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కడపలోని కె.ఎస్.ఆర్.ఎం. ఇంజినీరింగ్ కళాశాల (ఆటోనమస్) వ్యవసాయ రంగంలో విద్యార్థులకు నైపుణ్యాలను అందించేందుకు మరో అడుగు ముందుకు వేసింది. శనివారం ప్రఖ్యాత సంస్థ అయిన "ప్రూడెంట్ స్మార్ట్ సొల్యూషన్స్ (పిఎస్-ఎస్)తో ఈ కళాశాల అవగాహన ఒప్పందం (యంఓయు)ను కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా వ్యవసాయ రంగంలో ప్రాజెక్టులు, పరిశోధనలు, ఇంటర్న్‌షిప్‌లు, శిక్షణ కార్యక్రమాల రూపకల్పనలో విద్యార్థులకు అనేక అవకాశాలు లభించనున్నాయి. ప్రూడెంట్ స్మార్ట్ సొల్యూషన్స్ సంస్థ విద్యార్థులకు ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లను కల్పించడమే కాకుండా, వ్యవసాయ ప్రాజెక్టుల అమలు కోసం మార్గదర్శకత్వం కూడా అందించనుంది. ప్రాజెక్టుల నిర్వహణ విధానం, నాణ్యత ప్రమాణాలు, ఖర్చుల అంశాలపై దశలవారీగా తుది నిర్ణయాలు తీసుకుంటారు. విద్యార్థి బృందాలకు విభాగ మెంటర్లు అందించి, నిర్దిష్ట కాలవ్యవధిలో ప్రాజెక్టులను పూర్తి చేసేలా ప్రోత్సహించనున్నారు. అలాగే అధ్యాపకులు, విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందజేయనున్నారు. ఈ ఒప్పందం 2025 ఆగస్టు 6 నుంచి అమలులోకి రానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ.ఎన్.




ప్రసాద్, ఎం.ఓ.యూ విభాగాధిపతి ప్రొఫెసర్ వి. గిరిధర్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఎం. వెంకట నారాయణ, ఐక్యూఏసీ డీన్ డాక్టర్ విజయ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

**DOCUMENT LOST**

I, Veluru Anasuya, W/o Veluru Srinivasa Reddy, residing at Door No. 4-4-58/2, Bhavanipeta, Pulivendula, Y.S.R. Kadapa District, have lost my original Property Registration Link Document No. 1075, dated 17/02/1984, at Pulangallu Xerox Center, Pulivendula, on 14/01/2025. If found, please contact the above address.

**DOCUMENT LOST**

I, Veluru Srinivasa Reddy, S/o Late Veluru Chinna Gangi Reddy, residing at Door No. 4-4-58/2, Bhavanipeta, Pulivendula, Y.S.R. Kadapa District, have lost my original Property Registration Link Document No. 333, dated 18/01/1984, at Pulangallu Xerox Center, Pulivendula, on 14/01/2025. If found, please contact the above address.

# ఎర్రగుంట్ల అర్బన్ సీఐగా విశ్వనాథరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరణ



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల అర్బన్ సిఐగా విశ్వనాథరెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సిఐగా పనిచేసిన నరేష్ బాబును బదిలీల్లో భాగంగా జమ్మలమడుగు వెళ్లారు. రాయచోటి లో ట్రాఫిక్ సిఐగా పనిచేస్తున్న విశ్వనాథ్ రెడ్డి బదిలీలలో భాగంగా ఎర్రగుంట్ల అర్బన్ సీఐగా నియమిస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. ఆ మేరకు సోమవారం ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథ్ రెడ్డి బాధితుల స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రగుంట్ల అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు. పేకాట, మట్కా, గ్యాంబ్లింగ్ క్రికెట్ బెట్టింగ్ తదితర కార్యకలాపాలను పై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ట్రాఫిక్ నియంత్రణపై కూడా దృష్టి సారిస్తామన్నారు. తప్పు చేసిన వారు చట్టం దృష్టిలో తప్పించుకోలేరన్నారు.

# దోమల నివారణకు చర్యలు

**– దోమకాటు వ్యాధులపై అప్రమత్తం**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** దోమల నివారణకు చర్యలు చేపట్టినట్లు వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఉప అధికారి డా.ఖాజామొహిద్దీన్, మలేరియా జిల్లా అసిస్టెంట్ అధికారి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక శ్రీరామనగర్ ప్రాంతంలో సైఫెనోత్రిన్ ని స్ప్రే నిర్వహించారు. అనంతరం దోమకాటు వల్ల వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగిన సలహాలు సూచనలు చేశారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.ఖాజామొహిద్దీన్ మాట్లాడుతూ దోమల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అందుకు దోమతెరలు, డ్రైడే తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మలేరియా అసిస్టెంట్ అధికారి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ కి అందించాలని ఆదేశించారు. మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికిత్స అందించాలన్నారు. ఆ గ్రామంలో ఫీవర్, లార్వా సర్వేలు చేసి ప్రజలకు రక్త పరీక్షలు చేయాలన్నారు. వీటి గురించి అవగాహన కల్పించాలన్నారు. వైద్య అధికారులు సుభాషిణి, నిహారిక, సునిత, సుశాంతి, సిద్దయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో పరమశివునికి శ్రావణ మాసం సోమ వారాన్ని పురస్కరించుకొని ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహి ంచారు. ఈ కార్యక్ర మాల్లో భాగంగా తెల్లవారు జామున నుండి స్వామివారికి ప్రధాన అర్చకులు రుద్ర శివ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం భస్మాభిషేకం సహస్రనామ అష్టోత్తర శతనామావళి, లింగాష్టకం, తదితర పూజా కార్యక్రమాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సూర్ధిక రెడ్డి నిర్వహకులు మాట్లాడుతూ శ్రావణ మాసం పురస్కరించుకొని ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి మొక్కలు చెల్లించుకోవడం జరుగుతోందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండోమెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ మెడికల్ కళాశాలలో యాంటి-ర్యాగింగ్ వారోత్సవాలు ఘనంగా నిర్వహణ

**కడప రిమ్స్, మేజర్‌న్యూస్ :** ఆగస్టు 12 నుండి 18 వరకు రిమ్స్ (రిమ్స్) మెడికల్ కళాశాలలో యాంటి-ర్యాగింగ్ వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విద్యాసంస్థలలో ర్యాగింగ్ లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎన్ఎంసి) ఆదేశించింది. దానికి అనుగుణంగా ఈ వారోత్సవాల నిర్వహణ జరిగింది.వారోత్సవాల ప్రారంభంలో "ర్యాగింగ్ నివారణపై విద్యార్థులు ఏమి చేయాలి?" అనే అంశంపై డ్రాయింగ్ పోటీ నిర్వహించబడింది. ఇందులో విద్యార్థులు సృజనాత్మకతను ప్రదర్శిస్తూ ర్యాగింగ్ వ్యతిరేకతపై తమ అభిప్రాయాలను కళాత్మకంగా వ్యక్తపరిచారు. ఉత్తమ చిత్రాలు రూపొందించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డా. జమున చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయబడ్డాయి.ఇంతటితో ఆగకుండా, ర్యాగింగ్ పై అవగాహన పెంపొందించేందుకు మెడికల్ కళాశాల నుండి హాస్పిటల్ వరకు ఒక అవగాహనా ర్యాలీ కూడా నిర్వహించబడింది. ఈ ర్యాలీలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు, అధికారులు కూడా




సక్రియంగా పాల్గొన్నారు. ఈ వారోత్సవాల ద్వారా విద్యార్థులలో ర్యాగింగ్ పై అవగాహన పెరిగే అవకాశం ఉండగా, కొత్త విద్యార్థులకు స్నేహపూర్వక వాతావరణం కల్పించడంలో ఇది ఒక మంచి అడుగు అని కళాశాల నిర్వహణ అభిప్రాయపడింది.

# నేత్రదానం అభినందనీయం

**ఇన్ ఛార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్**

**స్నేహ సేవాసమితి మధుసూదన్ కి నేత్రదాత జ్ఞాపిక**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** నేత్రదానం చేయడం అభినందనీయం అని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఇన్ ఛార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్ పేర్కొన్నారు. ప్రొద్దుటూరు కి చెందిన స్నేహ సేవాసమితి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి సతీమణి శ్రీలక్ష్మి కొన్నాళ్ళ క్రితం మరణించిన విషయం అందరికి తెలిసిందే ఆ సమయంలో మధుసూదన్ రెడ్డి నేత్రదానానికి అంగీకరించి పులివెందుల స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో ఆమె నేత్రాలు దానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి కి సోమవారం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా "నేత్రదాత అమర్ రహే" పేరుమీద శ్రీలక్ష్మి జ్ఞాపిక ను రక్తనిధి కేంద్రం నందు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇద్దరు అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యానికి శ్రీకారం చుడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం అభినందనీయం అని మధుసూదన్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రొద్దుటూరు పట్టణం లో నేత్రదానం చేసిన పలువురికి వారి వారి ఇంటికి వెళ్లి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమం లో రక్తనిధి టెక్నీషియన్ రామక్రిష్ణ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ రహదారులపై గుంతలు పూడ్చండి

**ప్రజలు తిరగడానికి సౌకర్యం ఎక్కడ**

**సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర**



**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చిన్న చెప్పలేదు వద్ద గుంతలు పూడ్చి ప్రజలు తిరిగేదానికి సహకరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు, సోమవారం రోడ్లను పరిశీలించిన గాలి చంద్ర మాట్లాడుతూ గాలి చంద్ర మాట్లాడుతూ కమలాపురం నుంచి చిన్న చెప్పలి పొడదుర్తి, వెంకటాపురం అదేవిధంగా బయనపల్లి పాయశం పల్లె మీదుగా ఎక్కడ చూసినా రోడ్లు మోకాళ్ళ లోతు గుంతలు పడడం జరిగింది, అనునిత్యం గ్రామాల నుంచి కమలాపురం పట్టణానికి వెళ్లే ప్రజలు అనేక అవస్థలు పడడం జరుగుతుందన్నారు, ఈ రహదారుల్లో పెద్ద పెద్ద ఇసుక టిప్పర్లు ప్రతిరోజు తిరగడం వలన రోడ్లు గుంతలు పడి అక్కడే నీరు నిల్వ ఉండడం వలన ఆటోలు. టూవీలర్స్ ప్రమాదానికి గురవుతున్నారు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఆ రోడ్డు మార్గాల్లో వెళితే నొప్పులతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది కాబట్టి వీటన్నిటికీ ముఖ్య కారణం అధిక లోడుతో వెళుతున్న ఇసుక. మైన్స్ టిప్పర్లు లారీలు వెళ్లడం వలన ఏర్పడుతున్నాయి కాబట్టి వాటిని నియంత్రణ చేయాలి రోడ్డు గుంతల పైన అధికారులు దృష్టి సారించి తక్షణమే పుడ్చే విధంగా చొరవ తీసుకోవాలన్నారు, ఈ కార్య క్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# బద్వేల్ నియోజకవర్గాన్ని కడప జిల్లాలోనే కొనసాగించాలి

**ఆర్డిఓ కు వినతి పత్రం సమర్పించిన ముత్యాల ప్రసాద్ రావు.**

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గాన్ని కడప జిల్లాలోనే కొనసాగించాలని బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సోమవారం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు వినతి పత్రం సమర్పించారు. ఈనెల 13వ తేదీన పోరుమామిళ్ల పట్టణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద దాదాపు 2000 మందితో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. సంతకాల సేకరణ చేసిన పత్రాలను కడప కలెక్టర్ కు అందజేయాలని ఆర్డీవోకు ఇవ్వడం జరిగింది. బద్వేల్ నియోజకవర్గం కడప జిల్లాలోనే కొనసాగించాలని ముక్తకంఠంతో అన్ని రాజకీయ పార్టీ నాయకులు, దళిత సంఘాలు.,మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగులు. తమ అభిప్రాయాలను తెలియజేశారన్నారు. ఈ




కార్యక్రమంలో విశ్వవిందు పరిషత్ నాయకులు. ఉండేలా శ్రీనివాసులు రెడ్డి,మాల మహానాడు నియోజకవర్గ యువ నాయకులు. కడుగు బాబు, సిపిఐ ఏరియా కౌన్సిల్ మెంబర్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31 తేదీ వరకు పంటల బీమకు అవకాశం

**– రైతులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి**
**– వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద రైతులు సాగు చేసిన పంటలకు బీమా చేసుకునేందుకు గడువును ఆగస్టు 31 వరకు పొడిగించినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో సాగు చేసిన వరి, జొన్న, ఉల్లి,పసుపు, తదితర పంటలు సాగు చేసిన రైతులు తమ పంటకు బీమా చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఈనెల చివరి31తేది వరకు పొడిగించిందని అన్నారు. ఎవరైనా రైతులు ఇంకా పంటల బీమాచేసు కోకపోతే, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.పం టల బీమా చేసుకోవడం కోసం మీకు సమీపంలోని సచివాలయాల పరిధిలోని రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ సహాయకుని వద్దకు వెళ్లి పంట ధ్రువీకరణ పత్రాన్ని పొంది మీసేవ కేంద్రాల్లో నిర్ణీత ప్రీమియం చెల్లించి పంటల బీమా చేయించుకోవాలని తెలిపారు. పసుపు పంటకు 100రూపాయలు, కంది 36 రూపాయలు, జొన్న పంటకు 38 రూపాయలు,మినుములు 38రూపాయలు,ఉల్లి పంటకు 90 రూపాయలు, వరి పంటకు 84 రూపాయలు చెల్లించాలని ఏవో తెలిపారు.

# పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**తహసిల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కార్యక్రమంలో భాగంగా దువ్వూరు తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి తహసిల్దార్ సంజీవరెడ్డి అర్జీలను స్వీకరించారు.. ఈ సందర్భంగా తహసిల్దార్ సంజీవరెడ్డి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా శాఖలమండల అధికారులు నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. రీఓపెన్ కాకుండా అర్జీలను సకాలంలో, గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్ , ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ కానగూడూరు సెక్టార్ సూపర్వైజర్ కళావతి, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా... సూపర్ సిక్స్ అమలు

**– హామీల్లో నాలుగు పథకాలు అమల్లోకి**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నప్పటికీ ఏపి సిఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నట్లు టిడిపి సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి లు అన్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లోని స్త్రీ శక్తి ద్వారా చిన్న పిల్లల నుంచి పెద్ద వాళ్ల ప్రతి మహిళ ఉచిత బస్సు ప్రయాణం చేయవచ్చన్నారు. ఈ పథకంపై వైకాపా మీడియా అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. అలాగే దేశంలోని ఏ రాష్ట్రం లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాల అమలు ఉందని, ఆ ఘనత సిఎం చంద్రబాబుదే అన్నారు. సామాజిక పెన్షన్ ని మూడు నుంచి నాల్గు వేలు, వికలాంగులకు మూడు నుంచి ఆరు వేలకు పెంచి లబ్ధిదారు ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైందన్నారు. తల్లికి వందనం కింద స్కూల్ కి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15 వేలు, మహాశక్తి దీపం పథకం కింద ప్రతి ఇంటికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖిభవ కింద ప్రతి రైతుకు ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి ప్రభుత్వం చెప్పినట్లుగా నాల్గు పథకాలను అమల్లోకి తెచ్చిందన్నారు. వీటి అమలును జీర్ణించుకో లేక అసత్య ఆరోపణలు, ఫేక్ ప్రచారాన్ని చేస్తున్నారని, వీటిని మానుకోవాలని హితవు పలికారు. టిడిపి నాయకులు శేషారెడ్డి, భాస్కర్ రెడ్డి(ఎల్బిఆర్), నాగభూషణం, వేణుగోపాల్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, మేస్త్రీ రమణ, ఎంవి రమణ, శంకర్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గుండె వైద్య శిబిరంనకు విశేష స్పందన




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలో సాయి కృప మెడికల్స్ అండ్ సాయి కృప ప్రథమ చికిత్స కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ శిబిరమునకు విశేష స్పందన లభించింది. ఈ శిబిరం నందు కిమ్స్ సవేరా అనంతపురం వారి బృందంచే డాక్టర్ . నితీష్ ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు . ఈ క్యాంపు నందు సుమారు 200 మంది రోగులకు చికిత్స అందించారు. డాక్టర్. నితీష్ మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్యం అందించమే కిమ్స్ హాస్పిటల్ వారి ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి కృప ప్రథమ చికిత్స కేంద్రం డాక్టర్ ఉలిగళ్ళ నారాయణ, కిమ్స్ హాస్పిటల్ పిఆర్ ఓ రామాంజనేయులు, కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది. సాయి కృప హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 22న 'కమనీయ కవితలు' పుస్తకావిష్కరణ

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** జిఎల్ లావణ్య కవితీకరించిన 'కమనీయ కవితలు' అనే పుస్తకాన్ని వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 22వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు కడప సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఆవిష్కరిస్తున్నట్లు రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత జిల్లా సెసెన్స్ న్యాయమూర్తి షేక్ మొహమ్మద్ ఇస్మాయిల్, విశిష్ట అతిథులుగా ప్రసిద్ధ వైద్యులు డాక్టర్ పుత్తా బాలిరెడ్డి, జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం,గౌరవ అతిథులుగా ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, కవి డాక్టర్ వి సలీం బాషా, ఇంటాక్ కేంద్ర పాలకమండలి సభ్యులు, కడప చాప్టర్ కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి, పుస్తక సమీక్షకులుగా వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ జి వి సాయి ప్రసాద్, సభా సమన్వయకర్తగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం సంయుక్త కార్యదర్శి భూమిరెడ్డి స్వరూపారాణి పాల్గొంటారని అన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన అవసరం

**ఏఎస్ఐ శంకర్ నాయక్**



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** సైబర్ నేరాల పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని ఏఎస్ఐ శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై సిబ్బందితో కలిసి సోమవారం అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ గుడ్ టచ్,బ్యాడ్ టచ్ గురించి బొమ్మ ద్వారా విద్యార్థులకు వివరించారు. మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలతో కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అలాగే ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు గురించి వివరించారు.రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబం అన్ని విధాలుగా ఇబ్బందులకు గురవుతుందని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. పిల్లలు బయట ఎలా ప్రవర్తించాలి,అపరిచితుల పట్ల ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన యాప్ ల గురించి అవగాహన కల్పించి యాప్ లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ అవగాహనా కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్నాదేవి,పోలీసు సిబ్బంది వీరా రెడ్డి,విద్యార్థినీల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతే జీవన ప్రగతికి నాంది

**ప్రిన్సిపల్ ఉమామహేశ్వరరావు ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల**

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** ఆర్థిక అక్షరాస్యతే ప్రతి ఒక్కరికి జీవన ప్రగతికి నాంది కావాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపల్ టి. ఉమామహేశ్వరుడు పిలుపునిచ్చారు. కళాశాలలో సోమవారం హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ వారి సౌజన్యంతో గురుకులంలో సైబర్ క్రైమ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రతి ఒక్కరు సైబర్ క్రైమ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు, ఏపీజీబీ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ జి కృష్ణారెడ్డి మాట్లాడుతూ డిపాజిటర్లకు అవగాహన లేకపోవడంతో 67 వేల కోట్ల రూపాయలు డిపాజిటర్లు వదిలేసారని ఆయన తెలిపారు, విద్యార్థులు బ్యాంకు లావాదేవీల పైన అవగాహన పెంపొందించుకొని వాటి సేవలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడాలని కోరారు, బి.మటం ఏ.పీ.జీ.బీ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్. షేక్ అక్బర్ బాషా మాట్లాడుతూ, విద్యార్థులు సైబర్ క్రైమ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు, బ్యాంకులు తక్కువ ప్రీమియంతో అందిస్తున్న పలు రకాల ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ప్రతి విద్యార్థి




చదువుతోపాటు వ్యక్తిగత స్కిల్స్ ను పెంపొందించుకోవాలని కోరారు, హెడ్స్ సంస్థ అధ్యక్షుడు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ, సైబర్ క్రైమ్స్ కు గురైన వారికి 1930 ఫోన్ కాల్స్ శ్రీరామరక్ష లాంటిది అన్నారు, ఈ సందర్భంగా సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించే పోస్టర్స్ పాంప్లెట్స్ ను విడుదల చేశారు ,రాట సంస్థ కళాకారుల బృందం సైబర్ క్రైమ్స్ పై తమ పాటల ద్వారా విద్యార్థులకు చక్కటి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె ఉదయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ లకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

### జాయింట్ కలెక్టర్‌కు బిఎస్పీ వినతి



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్ పిలుపు మేరకు కడప జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప ఆధ్వర్యంలో కడప జిల్లా జాయింట్ కలెక్టర్ రు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా గుర్రప్ప మాట్లాడుతూ బీసీలకు వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మెమోరాండం ఇవ్వడం జరిగింది. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయని బీసీలకు రాజ్యాధికారం బహుజన సమాజ్ పార్టీ ద్వారానే సాధ్యమని అని తెలియజేశారు. బీసీల కోసమే ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో బహుజన్ సమాజ్ పార్టీ పనిచేస్తుందని అందుకే ఈ రాష్ట్రంలో ఉన్న బీసీలందరూ ఏకతాటిపై వచ్చి బహుజన సమాజ్ పార్టీని ఆదరించి బెహన్ కుమారి మాయావతిని ప్రధానమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి బాలచంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ .బేబీ, జిల్లా అడ్వైజర్ రెడ్డయ్య కుమార్ ,వినోద్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రయాణికులకు అగచాట్లు ఆగిపోయిన ఆర్టిసి బస్సు

### వాహనాలలో కర్నూలుకు వెళ్లిపోయిన ప్రయాణికులు




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల నుండి కర్నూలుకు సోమవారం బయలుదేరిన ఏపీ 04 జెడ్ 0184 సోమవారం అల్ట్రా డీలక్స్ జమ్మలమడుగు ఘాట్ వద్ద గేర్లు పడక ఏగుమారిలో నిలబడిపోయింది. దీంతో ప్రయాణికులు, ఇంజనీరింగ్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పేరుకు మాత్రం అల్ట్రా డీలక్స్ అనిపేరు పెట్టారు కానీ అందులో ఏ సదుపాయాలు సక్రమంగా లేవని వారు అంటున్నారు.దూర ప్రాంతాలకు వెళ్లే బస్సులను పాత బస్సులు వేయడమేమిటిని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పరీక్షలు ఉంటే ఎట్లా అని వారంటున్నారు. ఒకవేళ ఎవరైనా అనారోగ్యంతో కర్నూల్లో చూపించుకునేందుకు వెళుతూ ఉంటే ఇలాంటి డొక్కు బస్సులు వేస్తే ఎలా అని వారు వాపోయారు. కొంతమంది ప్రయాణికులు కార్లను పిలిపించుకొని అక్కడ నుండి వారి కమ్మే స్థానాలకు వెళ్లిపోయారు. తీసుకున్న టిక్కెట్లు డబ్బులు రాక ప్రయాణికులు కొంతమంది వేరే బస్సులు ఎక్కి వెళ్ళిపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దూరప్రాంతాలకు వెళ్లే బస్సులను మంచి కండిషన్లో ఉండే బస్సులు వేయాలని ప్రయాణికులు విద్యార్థులు కోరుతున్నారు.

# 15 మద్యం సీసాలు స్వాధీనం

### కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి సోమవారం పోరుమామిళ్ల మండలం, తోకలపల్లి గ్రామం వద్ద అదే గ్రామానికి చెందిన కారు పుష్పరాజు 47 సం"లు అను వ్యక్తి అనుమతి లేకుండా అక్రమంగా తీసుకు వెళ్తున్న 15 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని అతన్ని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

# జెవివి ప్రొద్దుటూరు నూతన కమిటీ ఏర్పాటు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** జన విజ్ఞాన వేదిక ప్రొద్దుటూరు కమిటీని ఆదివారం నందిని క్లాత్ మార్కెట్ లోని జెవివి కార్యాలయంలో జరిగిన మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా వేంపల్లి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా నంగా రాజేష్, కోశాధికారిగా డాక్టర్ కె. చక్రధర్, సమత కన్వీనర్ గా ఎన్. రాజ్యలక్ష్మి లను ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా పి. ఉషారాణి, జి.టి. ఈశ్వరయ్య, డాక్టర్ దస్తగిరి, ప్రసన్న కుమార్, హేమంత్, గఫార్, కార్యదర్శులుగా ఎన్. సునీత, బాల సుందర్, మహేష్, మహిత, జయసింహ, పవన్, గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ డి. నరసింహారెడ్డి, గౌరవ సలహాదారులుగా మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, గోపినాథ్ రెడ్డి, డాక్టర్ పి.వి. చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులుగా 29 మందిని, ప్యాట్రన్స్ గా ముగ్గురిని, విద్య, ఆరోగ్యం, పర్యావరణం, పబ్లికేషన్స్, చెకుముకి సబ్ కమిటీ కన్వీనర్లను, కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష,




ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్య, ఆరోగ్యం, పర్యావరణ రంగాల్లో కృషిని పెంచుతామని, సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామని వివరించారు.

# మోరే కుటుంబ సభ్యుల సహకారంతో శివోహం అన్నప్రసాద సేవ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారు నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా ఈ సోమవారం మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు మోరే కుటుంబ సభ్యులు, వాసవీ అన్నమయ్య లహరి గ్రూప్ వారి సంయుక్త సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న దాతలు మాట్లాడుతూ దాదాపు గత 4 సంవత్సరాలుగా శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారు అన్నప్రసాద సేవ నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ప్రతి వారం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా శివోహం అన్నప్రసాద సేవ సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించడం వారి సేవా నిరతికి నిదర్శనమన్నారు. వారి సేవలు మరిన్ని రోజుల పాటు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, లింగారెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, దేవానంద్ పాల్గొన్నారు.

# పెన్నా పరివాహక ప్రజలు అప్రమత్తంగా వుండాలి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** పెన్నానది ఉద్రుతి కారణంగా పెన్నా పరివా హక ప్రజలు అప్రమత్తంగా వుండాలని రూరల్ సి.ఐ బాల మద్దిలేటి తెలిపారు .ప్రొద్దు టూరు రూరల్ పి.ఎస్ పరిధిలోని ఆర్టీపీపీ రహదారి పై భారీ వర్షాల నేపథ్యంలో పెన్నా నది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం ప్రొద్దుటూరు రూరల్ సి.ఐ బాల మద్దిలేటి ఆధ్వర్యంలో ఎస్.ఐ కె.సి.రాజు, సిబ్బంది కాజ్ వే పై సోమవారం బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. అత్యాధునిక డ్రోన్ కెమెరా ద్వారా నిఘా ఉంచుతూ నదీ పరివాహక ప్రాంతాల్లో ఎవరైనా ఉంటే వారిని వెంటనే అప్రమత్తం చేస్తూ అక్కడి నుండి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచించారు.




# మలయాళ స్వామి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ గుర్తింపు రద్దు చేయాలి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక మలయాళ స్వామి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ గుర్తింపు రద్దు చేయాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఈ విషయమై మండల రెవెన్యూ అధికారి కార్యాలయం నందు రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ సంజయ్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలోని గీతాశ్రమంలో ఉన్న శ్రీ మలయాళ స్వామి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కళాశాలలో చక్ర కోచింగ్ సెంటర్ నడుపుతూ ఎటువంటి కళాశాల విద్యార్థులకు క్లాసులు నిర్వహించకుండా ఎటువంటి ఫ్యాకల్టీ లేకుండా ఓన్లీ ఒక్క ప్రిన్సిపల్ తో మాత్రమే కళాశాలని నిర్వహిస్తూ అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు చేర్చుకుంటూ లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేసుకుంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు. సంవత్సరాలు గడిచినప్పటికీ ఒక ఆశ్రమం రూముల్లో కళాశాల ఏర్పాటు చేసుకొని ఇంతవరకు వరకు సొంత బిల్డింగ్ కట్టుకోకుండా వచ్చిన ఫీజులను కళాశాల డెవలప్మెంట్ ఉపయోగించకుండా వారి ఆదాయాన్ని పెంచుకుంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు.తక్షణమే ఈ కళాశాల యజమాన్యంపై చర్యలు తీసుకొని పై అధికారులకు తెలియపరచి కళాశాల గుర్తింపు రద్దు చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# ప్రజల అందుబాటులోకి పాపాగ్నీనది నీరు

### పర్యవేక్షణ అధికారి ఏ.నాగభూషణం రెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** గత కొన్నేళ్లగా స్థానిక పంచాయతీ పరిధిలోని ఆయా వార్డు ప్రజలకు బోర్ల నుంచి వచ్చే త్రాగునీరు అందుతుండేది. అయితే వివిన్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏ. నాగభూషణం రెడ్డి, వేంపల్లె గ్రామ పంచాయతీ పర్యవేక్షణ అధికారిగా విచ్చేశారు. ఆయా వార్డులకు సంబంధించి పాతహాలు సమీపంలో ఉన్న పాత ట్యాంక్ లోకి పాపాగ్నినది నీటిని ఎక్కించారు. దీంతో పంచాయతీ పరిధిలోని 3,4,5,6,7,8 వార్డులకు పాపాగ్ని నది నీటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. పర్యవేక్షణ అధికారి నాగభూషణం రెడ్డిని ఆయా వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేసి, అభినందించారు.



# 8 వారాల పాటు అవగాహనా కార్యక్రమాలు

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ , జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ సహకారం తో ఏపీ శాక్స్,నాకో ఆదేశాల ప్రకారం వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కడప కలెక్టరేట్ నందు ప్రజలలో హెచ్.ఐ.వి, ఎయిడ్స్ సుఖ వ్యాధులు మాదక ద్రవ్యాలు అవగాహనా కల్పించేయందుకు 2 నెలల పాటు ఆగష్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు " ఇగ్నోర్ చేయవద్దు మరొక్కసారి గుర్తు చేసుకోండి" రాష్ట్ర స్థాయి కాంపెయిన్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి లాంచనంగా ప్రారంభించారు. అవగాహనా పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లా ఉన్న ఆరోగ్య శాఖా సిబ్బంది పి.హెచ్.సి స్టాఫ్ ,టింగోలు, లింక్ వర్కర్ స్కీం, స్వచ్ఛంద సేవ సంస్థలు సహకారం తో జిల్లాలో ని కళాశాలలు ఎన్.ఎస్.ఎస్.,ఎన్.సి.సి., స్కూల్స్, లైన్ డిపార్ట్మెంట్స్ కు ప్రతి గ్రామాని కి వెళ్లి హెచ్.ఐ.వి. పరీక్ష, సుఖ వ్యాధులు, కండోమ్, టోల్ ఫ్రీ నెంబర్ 1097, హెచ్.ఐ.వి యాక్ట్ 2017, హెచ్.ఐ.వి అపోహలు మీద ర్యాలీలు లైన్ డిపార్ట్మెంట్ సహకారంతో ప్రచారం జరుగుతోంది.ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది. జనాభాలో హెచ్ ఐ వి, సుఖవ్యాధుల గురించి పరిజ్ఞానం, అవగాహన పొందించండానికీ, సురక్షిత పద్ధతులు పాటించడానికీ, హెచ్ఐవి ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో మరియు స్టూడెంట్స్ అవగాహన కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్ ఐవి పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా నాకో



ఆదేశాలకనుగుణంగా జిల్లాలలో అవగాహనా కార్యక్రమాల్ని చేపడతారు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ అతిధి సింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె . నాగరాజు, డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు, జిల్లా ఎయిడ్స్, లెప్రసి, టిబి అధికారి డాక్టర్ ఎస్. రవి బాబు , జిల్లా పరిషత్ సిఈఓ,జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్, ప్రాజెక్ట్ డైరెక్టర్, డి.ఆర్.డి.ఏ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ వి. భాస్కర్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, స్వచ్ఛంద సంస్థలు,అబ్దుల్ సాదిక్ లు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించండి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఎస్పి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు, మొత్తం 149 మంది అర్జీలు అందజేశారు, ఎస్పీ వారితో నేరుగా మాట్లాడారు, సకాలంలో వాటిని పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు, .ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించే ఫిర్యాదులు పునరావృతం కాకుండా ఆయా పిర్యాదుల పై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి శాశ్వత పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారు, ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు మహిళా పి.ఎస్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి, పాల్గొన్నారు.

# ఇది ఒక్కటి తింటే బరువుకు, డయాబెటిస్‌కు చెక్,ఇంకా మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలు



మనం నిత్యం వంటలో ఉపయోగించే ఒక పదార్థం మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. అయితే దాని యొక్క ప్రయోజనాలను గురించి తెలుసుకుని దానిని వినియోగించు కోవడం అవసరం. సాధారణంగా మనం వంటలలో రుచికోసం ఉపయో గించే జీలకర్ర ఒక సుగంధ ద్రవ్యం. ఇది మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది.జీలకర్రలో ఫుల్ పోషకాలు జీలకర్రలో విటమిన్ ఏ, విటమిన్ ఈ, విటమిన్ సి, విటమిన్ కే మరియు విటమిన్ %ఎ%6 ఉంటాయి. అంతేకాదు ఐరన్, మెగ్నీషియం, కాల్షియం తదితర పోషకాలు ఉంటాయి. జీలకర్రను మనం నిత్యం ఆహారంలో భాగంగా తీసుకుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్య రక్షణకు కీలకంగా పనిచేస్తాయి జీలకర్ర మన శరీరంలో నొప్పులు, వాపులు తగ్గించడానికి ఉపయోగపడుతుంది. నిత్యం క్రమ పద్ధతిలో జీలకర్రను తీసుకుంటే ఇది మన కేంద్ర నాడీ వ్యవస్థ పైన కూడా ప్రభావాన్ని చూపించి మన జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. ప్రస్తుతం మనలో చాలామంది ఐరన్ డెఫిషియన్సీ తో బాధపడుతున్నారు. అటువంటివారు ప్రతిరోజు ఒక టీ స్పూన్ జీలకర్రను ఆహారంలో తీసుకుంటే ఐరన్ లోపాన్ని నివారించడానికి వీలవుతుంది.

# జిల్లాలో రెండు బార్లకు అనుమతి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ మరియు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యం లో కడప జిల్లా లోని (2) బార్లను గీత కులముల వారికి లాటరీ పద్ధతి లో కేటాయించారు. ఇందులో కడప నగరంలో 'గౌడ్' ఉపకులమునకు, ప్రొద్దుటూరు పట్టణంలో 'ఈడిగ' కులానికి కలెక్టర్ చేతుల మీదుగా లాటరీ తీసి బార్లను కేటాయి ంచారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజ్, సూపర్ండెంట్ రవి కుమార్, జిల్లా ఈడిగ సంఘము సెక్రటరీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు,

# చింతకొమ్మదిన్నె జిల్లా పరిషత్‌హై స్కూల్‌లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** డ్రగ్స్ రహిత సమాజం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. 'నషాముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా, నార్కోటిక్ సెల్ విభాగం మరియు 'ఈగల్' సిబ్బంది ఆధ్వర్యంలో చింతకొమ్మదిన్నె జిల్లా పరిషత్ హై స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా గంజాయి, ఇతర నిషిద్ధ డ్రగ్స్ నివారణకు ప్రభుత్వం ప్రత్యేకంగా 'ఈగల్' (ఎలైట్ యాంటి నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్) టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది.ఎన్.డి.పి.ఎస్. చట్టాల ప్రకారం డ్రగ్స్ వినియోగం, నిల్వ, సరఫరా వంటి కార్యకలాపాలకు కఠిన శిక్షలు విధించేలా చట్టం రూపొం దించబడిందని విద్యార్థులకు వివరించారు.డ్రగ్స్ లేదా గంజాయి విక్రయాల గురించి ఎవరైనా సమాచారం కలిగి ఉంటే, వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచ బడతాయని హామీ ఇచ్చారు.విద్యార్థులు, ఉపాధ్యా యులు డ్రగ్స్ నివారణకు తమవంతు కృషి చేస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా యువతలో డ్రగ్స్ పట్ల స్పష్టమైన అవగాహన పెరిగిందనారు

# విద్యార్థి సంఘాల ప్రవేశం పై జారీ చేసిన ఉత్తర్వుల్ని ఉపసంహరించుకోవాలని అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసనలు

## – వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు,పసుపులేటి సాయి దత్త ,డిమాండ్

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన పదిహేను నెలల్లోనే విద్యారంగాన్ని పూర్తిగా నీరుగార్చిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు బహిర్గతం అవుతాయనే భయంతోనే విద్యార్థి సంఘాలని ప్రభుత్వ విద్యాసంస్థల్లోకి రాకుండా చీకటి ఉత్తర్వులిచ్చిందని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థి సంఘాలతో సమావేశాలు నిర్వహించిన లోకేష్ నేడు ఇలాంటి ఉత్తర్వులివ్వడం ఏంటని ప్రశ్నించారు.పాఠశాలల్లో విద్యార్థులకిచ్చిన బ్యాగులు నెల రోజుల్లోనే చిరిగిపోయాయి.మధ్యాహ్న భోజనం అత్యంత నాసిరకంగా ఉన్నది...ఆంగ్ల బోధన అటకెక్కింది. సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయుల్ని కుదించి పాఠశాలల్ని రద్దు చేసింది. నాడు, నేడు రద్దు చేసి పాఠశాలల్ని నిర్వీర్యం చేసింది. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో కనీస వసతుల్ని కల్పించలేదు. ఇలాంటి సమస్యలన్నీ విద్యార్థి సంఘాల దృష్టికి వస్తాయనే లోకేష్ ఉత్తర్వులిచ్చారని విమర్శించారు. విద్యార్థుల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి వాటి సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేసేది విద్యార్థి సంఘాలే అన్నారు. మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ లని రాజకీయ కార్యక్రమాలుగా మార్చింది చంద్రబాబు, లోకేష్ లే అని తీవ్రంగా వారు దుయ్య బట్టారు. రాష్ట్రంలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో కలుషితాహారం వల్ల విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నా కుడా లోకేష్ స్పందించడం లేదన్నారు. గత జగన్ హయాంలో సంక్షేమ కార్యక్రమాల



గురించి విద్యార్థి నేతలు విద్యార్థులతో మాట్లాడే స్వేచ్ఛ ఉండేదని గుర్తుచేసారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఇటువంటి అప్రజా స్వామికమైన ఉత్తర్వులు ఐదేళ్లలో సీఎం గా జగన్ మోహన్ రెడ్డి ఇవ్వలేదని తెలిపారు. డా. బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన ప్రజా స్వామిక హక్కుల్ని లోకేష్ కాలరాస్తున్నారని తెలిపారు.విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలు రాకూడదంటూ పాఠశాల విద్యా శాఖ, ఇంటర్మీడియట్ బోర్డు జారీ చేసిన ఉత్తర్వుల్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

## సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక పాతపేటలోని శివాల యం అభివృద్ధికి కృషి చేస్తానని వేంపల్లె సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు అన్నారు. సోమ వారం ఆలయంలో ప్రదోషకాల పూజల్లో ఆయన పాల్గొన్నారు. కార్తీకమాసం లోపు ఆలయ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అంది స్తామని అర్చకుడు శంకర మంచి ప్రసాద్ శర్మకు హామీ ఇచ్చారు.

